



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 146 | మంగళవారం 4 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50


# టిప్పర్ టెర్రర్



- చేవెళ్ల సమీపంలో ఘటన
- బస్సును ఢీకొట్టిన కంకర టిప్పర్
- 19 మంది మృతి
- 24 మందికి తీవ్ర గాయాలు
- హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం
- బస్సును చీల్చుకుంటూ వెళ్లిన టిప్పర్
- కంకరలో కూరుకుపోయిన ప్రయాణికులు
- ఆ సమయంలో బస్సులో 72 మంది
- మృతుల్లో ముగ్గురు అక్కాచెల్లెళ్లు, భార్యాభర్తలు, తల్లీబిడ్డలు
- బాధితులను పరామర్శించిన స్పీకర్, మంత్రులు
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

రెప్పపాటు క్షణంలో ఊహించని ఘటన. ఏం జరిగిందో తెలుసుకొనేలోపే 19 మంది విగతజీవులు అయ్యారు. కంకర టిప్పర్ రూపంలో మృత్యువు వారిని కబళించింది. కూర్చున్న సీట్లోనే కంకర కప్పేయడంతో ఊపిరిరాడక తల్లడిల్లుతూనే తుదిశ్వాస విడిచారు. కాలేజీకని కొందరు.. దవాఖానకు మరికొందరు.. వ్యక్తిగత పనుల మీద ఇంకొందరు.. తాండూర్ నుంచి ఆర్టీసీ బస్సులో బయల్దేరారు. మరో గంటలో గమ్యం చేరేవారే.. ఇంతలోనే ఊహించని ప్రమాదం వారి ప్రాణాల్ని బలితీసుకుంది.

ఆయా కుటుంబాల్లో మాటలకందని విషాదాన్ని నింపింది. టిప్పర్ బస్సును ఢీకొట్టి, చీల్చుకొని, అదుపుతప్పి పక్కకు ఒరిగిపోవడంతో సీట్లలో కూర్చున్న ప్రయాణికులను కంకర కప్పేసింది. ఏమాత్రం తప్పించుకునేందుకు వీలులేకుండా పోయింది. ప్రమాదధాటికి బస్సు నుజ్జునుజ్జయింది. క్షతగాత్రుల ఆక్రందనలతో ఆ ప్రాంతం హృదయవిదారకంగా మారింది. ఈ దుర్ఘటన హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారి చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళ్తే..

- మిగతా 2లో..

## వాళ్లది జంగిల్ రాజ్

- వినాశనం కోసం కాంగ్రెస్, ఆర్జేడీ కుయుక్తులు : ప్రధాని
- 20 ఏండ్ల అభివృద్ధి ప్రస్తావించని మోడీ



**పాట్నా, సూర్యవాస్తవం:** జంగిల్ రాజ్ నడిపే వాళ్లుఎప్పుడూ వినాశనం కోసం నిలబడతారు. కాంగ్రెస్ తలపై ఆర్జేడీ వ్యక్తులు నాటు తుపాకీ పెట్టి, తేజస్వీ యాదవ్‌ను ఇండియా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించమని ఒత్తిడి తెచ్చిందని ప్రధాని మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ ఇప్పుడు ఆర్జేడీ ముంచేయాలనే సంకల్పించిందన్నారు. పనిలో పనిగా రెండు దశాబ్దాలుగా చేసిన అభివృద్ధిని చెప్పకుండా.. మత రాజకీయాన్ని ప్రయోగించిన మోడీ ఓటర్ల దృష్టి మరల్చే ప్రయత్నం చేశారు.

## రాష్ట్రంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు

### సీఎం లండన్ పర్యటనలో హిందూజాతో ఒప్పందం



**అమరావతి-సూర్యవాస్తవం:** దశలవారీగా ఏపిలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు హిందూజా గ్రూపు ముందుకు వచ్చింది. వెంటనే ప్రభుత్వంతో ఎంఓయు కూడా కుదుర్చుకుంది. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సిఐఐ సమ్మిట్‌కు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్‌లో పర్యటిస్తున్నారు. పలువురు పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా తొలిరోజు హిందూజా గ్రూపు ఛైర్మన్ అశోక్ హిందూజా, ఆ సంస్థ యూరప్ ఛైర్మన్ ప్రకాశ్ హిందూజాలతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. ఈభేటీలో రూ.20 వేల కోట్ల పెట్టుబడుల పెట్టేందుకు ప్రభుత్వంతో హిందూజా గ్రూపు అక్కడికక్కడే ఎంఓయు కుదుర్చుకుంది. విశాఖలో హిందూజా సంస్థకు ప్రస్తుతం ఉన్న 1050 మెగావాట్ల థర్మల్ ప్లాంట్లుకు అదనంగా మరో 1600 మెగావాట్ల సామర్థ్యానికి విస్తరించనుంది. ఒక్కొక్కటీ 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు కొత్త యూనిట్లను స్థాపిస్తోంది. అలాగే రాయలసీమలో భారీ సౌర, పవన్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తోంది. మరోవైపు ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు, లైట్ కమర్షియల్ వాహనాల తయారీ లక్ష్యంగా కృష్ణాజిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్ నెలకొల్పనుంది. వీటితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఇవి ఛార్జింగ్ నెట్‌వర్కు తీసుకువస్తుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్‌గా తీర్చిదిద్దడంలో హిందూజా గ్రూప్ పెట్టుబడులకు కీలకం అవుతాయని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పలువురు పారిశ్రామిక వేత్తలతోనూ చర్చించారు. పరిశ్రమలు స్థాపించడంతోపాటు జిసిసిలు

మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## 20 ఏండ్లలో ఎన్డీఏ ఏంచేసింది?

- బీహార్ ప్రజల్ని పట్టించుకోని నితీశ్ సర్కార్
- అవమానించేందుకు కూడా ఒక మంత్రిత్వ శాఖ పెట్టుకోవాలి
- ప్రధానికి ప్రియాంకా గాంధీ సలహా

**సోనాబర్సా, సూర్యవాస్తవం:** ప్రతిపక్ష నేతలందరినీ ఎగతాళి చేస్తూ దేశాన్ని, బీహార్‌ను ప్రధాని మోడీ అవమానిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. అందుకే అవమానించేందుకు కూడా మోడీ ఒక మంత్రిత్వ శాఖ పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. బీహార్ సోనాబర్సాలో ఎన్నికల ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. మోడీ అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారు తప్ప, బీహార్‌లోని ఎన్డీఏ

- మిగతా 2లో..



# రాష్ట్రంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)
ఏర్పాటు చేయాలని వారిని కోరారు. ఉపాధి కల్పించడంతోపాటు రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టేలా ముందుకు రావాలని, దీనికోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సిఎం వారికి వివరించారు. గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఏవియేషన్ వంటి రంగాల్లో పెట్టుబడుల అంశంపై భేటీల్లో ప్రస్తావించారు. ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్జ్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. లండన్‌లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా ఆక్టోపర్ ఇంటర్నేషనల్ సంస్థకు పేరుంది. అమరావతి, విశాఖలో కొత్త టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సిఎం వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్‌గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఎపిలో అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు సిఎం వివరించారు.

160 గిగావాట్ల

ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎం తెలిపారు. రోల్స్‌రాయిస్ సంస్థ సిటిఓ నిక్కీ గ్రేడిస్మిత్‌తో సిఎం చర్చించారు. ఓర్వకల్లులో మిలటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల మెయింటినెన్స్, ఓవర్ హాలింగ్ యూనిట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను వివరించారు. వరుస భేటీల్లో ఎస్ఆర్ఏఎం, ఎంఆర్ఏఎం గ్రూప్ ఛైర్మన్ శైలేష్ హీరనందానితో మాట్లాడారు. సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడులకు ఈ సంస్థ ఆసక్తి చూపించింది. శామ్కో హెూల్డింగ్స్ లిమిటెడ్ ఛైర్మన్ సంపత్‌కుమార్ మల్లాయతో మాట్లాడారు.

**దుబాయ్ లో నారాయణ పర్యటన**

విశాఖలో జరిగే సిఐఐ సమ్మిట్‌కు రావాలని దుబారులోని వ్యాపారవేత్తలను మంత్రి నారాయణ కోరారు. దుబారు పర్యటనలో భాగంగా మొదటిరోజు అక్కడే శోభా గ్రూప్ వైస్ ప్రెసిడెంట విక్రమ్‌దత్తాతో సమావేశం అయ్యారు. ఎపిని పెటుట్బడులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నామని వారికి తెలిపా3రు. కెఈఎఫ్ హెూల్డింగ్స్ ప్రధాన కార్యాలయంలో సంస్థ ఛైర్మన్ ఫైజల్ కొట్టికోలన్‌తో మంత్రి నారాయణ బేటీ అయ్యారు. విద్యారోగ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారాయణ వారిని కోరారు. ఈ పర్యటనలో సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు, మున్సిపల్‌శాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో
# 105 వినతులు

**- పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి పరిష్కారం చూపానున్న జిల్లా ఎస్పీ**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, నవంబర్ 3:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతీ పిటీషన్ ను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ సోమవారం నాడు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజల నుండీ ఎస్పీ 105 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



# టిప్పర్ టెర్రర్



**చేవెళ్ల- సూర్యవాస్తవం:** వికారాబాద్ జిల్లా తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు సోమవారం తెల్లవారుజామున 4.40 గంటలకు తాండూర్ నుంచి హైదరాబాద్ బయల్దేరింది. ఉదయం 6.30 గంటల సమయంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ రెవెన్యూ పరిధిలోని ఇంద్రారెడ్డినగర్ దాటగానే, మీర్జాగూడ వద్ద షాద్‌నగర్ నుంచి వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం చిట్టెంపల్లికి కంకర లోడ్‌తో వస్తున్న టిప్పర్ వేగంగా బస్సును ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ క్యాబిన్ చీల్చుకుంటూ ఐదు సీట్ల వరసలపై అడ్డంగా పల్టీ కొట్టింది. టిప్పర్‌తోపాటు అందులో ఉన్న కంకర మొత్తం బస్సులో పడటంతో ప్రయాణికులు అందులో కూరుకుపోయారు. వేగం ధాటితోపాటు కంకర కమ్మేయడంతో ప్రమాద తీవ్రత అధికమైంది.

ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే చేవెళ్ల పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. జేసీబీతో టిప్పర్‌ను వేరు చేశారు. బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను అతికష్టం మీద బయటకు తీశారు. 18 మృతదేహాలను గుర్తించారు. కొన ఊపిరితో ఉన్న ఓ వ్యక్తి చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రాణాలు విడిచారు. తీవ్రంగా గాయపడిన 24 మందిని చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆస్పత్రికి, వికారాబాద్ జిల్లా ఆస్పత్రికి, హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 72 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వికారాబాద్, తాండూర్, హైదరాబాద్ ఆస్పత్రులకు చెందిన వైద్య సిబ్బందితో పోస్టుమార్టం నిర్వహించారు. ఆ తర్వాత మృతదేహాలను బంధువులు, కుటుంబ సభ్యులకు అందజేశారు. అంత్యక్రియలు నిర్వహించారు. దుర్ఘటన విషయం తెలియగానే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆస్పత్రుల్లో క్షతగ్రాతులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందేలా ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యలు చేపడుతున్న క్రమంలో జేసీబీ పైకి దూసుకురావడంతో చేవెళ్ల సీఐ కాలుకి గాయమైంది.

**భారీగా ట్రాఫిక్ జామ్**

దుర్ఘటన జరిగిన హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్డుపై బస్సు, టిప్పర్ పడిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సింగిల్ రోడ్డు కావడంతో రవాణా స్తంభించింది. పోలీసులు ముమ్మర చర్యలు చేపట్టి, టిప్పర్, బస్సును తొలగించిన తర్వాత మళ్లీ రాకపోకలు సాగాయి. తీవ్ర ట్రాఫిక్ జామ్‌తో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు.

**ఆర్టీసీ బస్సు డ్రైవర్ దస్తగిరి బాబా మృతి**

బషీరాబాద్ మండలం మంతట్టి గ్రామానికి చెందిన దస్తగిరి బాబా(45) బస్సు డ్రైవర్. తాండూరు పట్టణానికి వలస వచ్చారు. సుమారు 20 ఏండ్లుగా తాండూరు పట్టణం పాత తాండూరులో నివాసం ఉంటున్నారు. అతనికి ఇద్దరు భార్యలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో టిప్పర్, లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. పదేండ్లుగా ప్రయివేటు బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం నడిపిన ఆర్టీసీ అద్దె బస్సుకు పది రోజుల క్రితమే డ్రైవర్‌గా చేరాడు. ప్రతి రోజూ ఇదే బస్సు హైదరాబాద్‌కు మొదటి సర్వీసు బస్సుగా వెళుతోంది. సోమవారం మొదటి సర్వీసుగా వెళ్లిన బస్సు ప్రమాదానికి గురికావడంతో అతనికి చివరి సర్వీసుగా మిగిలింది. రెండేండ్ల క్రితం వికారాబాద్ అనంతగిరి సమీపంలో బస్సు నడుపుతుండగా బ్రేకులు ఫేయిల్ కావడంతో అప్పట్లో చాకచక్యంగా వ్యవహరించి అందరినీ కాపాడారు. కానీ సోమవారం జరిగిన ప్రమాదం నుంచి తప్పించలేక తాను కూడా చనిపోయాడు.

**బస్సు ప్రమాదంపై సీఎం విచారం**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రగాఢ సానుభూతి : రాష్ట్రపతి ముర్ము**

'బస్సు ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నా. గాయపడిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా'

**ప్రాణనష్టం కలిచివేసింది: ప్రధాని మోడీ**

'బస్సు ప్రమాద ఘటనలో పలువురి ప్రాణనష్టం కలిచివేసింది. ఈ క్లిష్ట సమయంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి. మరణించిన ప్రతి ఒక్కరి కుటుంబానికి పీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ఎక్స్‌గ్రేషియా అందిస్తాం'

**ప్రమాద స్థలాన్ని సందర్శించిన జాన్‌వెస్లీ**

ప్రమాద స్థలాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పరిశీలించారు. బాధిత కుటుంబీకులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఆస్పత్రి వద్ద మిన్నంటిన రోదనలు**

మృతుల బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలతో చేవెళ్ల ఆస్పత్రి ప్రాంగణం గుండెల్ని పిండేసింది. తమ వారి మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరయ్యారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు, ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన వారు, మొత్తం ఇంటిల్లిపాదినీ కోల్పోయిన వారు కన్నీటి పర్యంతమయ్యారు. వారి రోదనలతో ఆస్పత్రి వాతావరణం మొత్తం దుఖ:సంద్రాన్ని తలపించింది.

**కంకరలో చిక్కుకున్న టీచర్**

వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన తొల్కట జయసుధ బంట్వారం గురుకుల పాఠశాలలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. పని నిమిత్తం హైదరాబాద్ వస్తున్న క్రమంలో జరిగిన బస్సు ప్రమాదంలో టీచర్ కంకరలో చిక్కుకు పోయింది. కంకర మీద పడి ప్రాణాల కోసం ఆర్తనాదాలు చేస్తున్న ఆ మహిళను స్థానికులు రక్షించి చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

# 20 ఏండ్లలో ఎన్డీఏ ఏంచేసింది?

(మొదటిపేజీ తరువాయి)
ప్రభుత్వం అవినీతి, అరాచకాల గురించి మాట్లాడటం లేదని ఆక్షేపించారు. బీహార్ అభివృద్ధి గురించి బదులుగా, ప్రతిపక్ష నేతలను ఎగతాళి చేస్తున్నారని మండిపడ్డారు. గత 20 ఏండ్లలో ఎన్డీఏ ప్రభుత్వం బీహార్‌కు ఏం చేసిందో చెప్పాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. నీతీశ్‌కుమార్ నేతృత్వంలోని బీహార్ సర్కార్‌ను నియంత్రించే రిమోట్ ఢిల్లీలో ఉందని ఆరోపించారు. "ఉపాధి కావాలా వద్దా? విద్యా కావాలని చెప్పండి. అందరూ ఒక నిర్ణయం తీసుకొండి. ఎన్నికలు వస్తున్నాయి. అందరూ వచ్చి పెద్ద పెద్ద మాటలు చెబుతారు. అందరి మాటలు వినండి. వారి మాటలను బేరిజు వేసుకొండి. వివేకంతో ఆలోచించండి. ఓటేయాలని ప్రియాంక గాంధీ కోరారు.

# కృత్రిమ మేధస్సుతో అడవి ఏనుగులకు పరిష్కారం



**అమరావతి సూర్య వాస్తవం, నవంబర్ 3:** కృత్రిమ మేధస్సు ద్వారా వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కుంకీ ఏనుగుల నుంచి కృత్రిమ మేధస్సు వరకు.. ప్రజలు, వన్యప్రాణుల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడంలో ఏపీ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ పెట్టారు. కుంకీల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు.. మానవ - వన్యప్రాణుల మధ్య సంఘర్షణ నివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దారి చూపుతోందని పేర్కొన్నారు. ఏపీ సరిహద్దుల్లోని అటవీ పరిసర గ్రామాల్లో అడవి ఏనుగులు చొరబడి చేస్తున్న విధ్వంసాన్ని అరికట్టేందుకు, మానవ - వన్యప్రాణుల సంఘర్షణను నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త సాంకేతిక వ్యవస్థను ఆవిష్కరించిందని ఉద్ఘాటించారు పవన్ కల్యాణ్. చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించిన ఏఐ ఆధారిత వ్యవస్థ, సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను కలిగి ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఏపీకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఇప్పటికే పలు సందర్భాల్లో గ్రామాల్లోకి చొరబడిన అడవి ఏనుగులను కుంకీలు విజయవంతంగా, సురక్షితంగా అడవిలోకి మళ్లించాయని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్.

# సంపాదకీయం

## ఆలోచనా విధానం మారితే చాలు

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో 9 మంది మరణించారు. అనేకమంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటం ఆందోళనకర విషయం. క్యూలైన్లలో తోపులాట జరగటం, అదే సమయంలో రెయిలింగ్ విరిగిపోవటం వల్ల ఈ విషాదం జరిగినట్టు సమాచారం. ఘటనాస్థలం నుంచి బయటకు వస్తున్న దృశ్యాలు అత్యంత భయానకంగా, విషాదకరంగా ఉన్నాయి.మహాకుంభ మేళా తొక్కిసలాట, దిల్లీ రైల్వే స్టేషన్?లో తొక్కిసలాట తిరుపతి క్యూ లైన్లలో తొక్కిసలాట, ఆర్సీబీ పరేడ్?లో తొక్కిసలాట నుంచి నేటి శ్రీకాకుళంలో జరిగిన ప్రమాదం వరకు.. ఈ ఏడాది అనేక విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఫలితంగా సెలవు దినాల్లో, పండుగ వేళ్లల్లో ఆలయాలు, రద్దీ ప్రాంతాలకు వెళ్లాలంటేనే భయంగా ఉంటోంది.భారీ సమూహం కదలికలు అదుపుతప్పి.. కిందపడిపోయి, ఉక్కిరిబిక్కిరి అవ్వడం వీటి వల్ల ప్రజల్లో భయం పెరుగుతుంది. చిన్న స్థలంలో ఎక్కువ మంది కదిలేందుకు ప్రయత్నిస్తారు. రద్దీ పెరిగిపోతుంది. గందరగోళం తారస్థాయికి చేరుతుంది.పలు అధ్యయనాల ప్రకారం మన దేశంలో 79శాతం తొక్కిసలాటలు మతపరమైన కార్యక్రమాల్లోనే జరుగుతుంటాయి! రద్దీని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా నిర్మించిన కట్టడాలు కూలిపోవడం, బ్యారికెడ్లను సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం, ఎంట్రీ-ఎగ్జిట్? చాలా ఇరుకుగా ఉండటం అనుకున్న దాని కన్నా ఎక్కువ మంది వచ్చినప్పుడు లేదా ఎక్కువ మంది రారు అనుకుని తక్కువ మందికి ఏర్పాట్లు చేసినప్పుడు, మేనేజ్? చేసేందుకు తగిన సిబ్బంది లేనప్పుడు, ఎగ్జిట్? పాయింట్లు ఎక్కువగా లేనప్పుడు. ఎవరైనా తప్పుడు వదంతులు వ్యాపించినప్పుడు. షార్ట్? సర్క్యూట్?, లైటింగ్? సరిగ్గా లేనప్పుడు, మంటలను అదుపుచేసేందుకు సరైన సెటప్? లేనప్పుడు గందరగోళం మొదలవుతుంది. వ్యవస్థలు సరిగ్గా ప్లాన్? చేయనప్పుడు, ప్రతిస్పందన ఆలస్యమైనప్పుడు, రియల్? టైమ్? మానిటరింగ్? లేనప్పుడు.పెద్ద సంఖ్యలో జనం గుమికూడినప్పుడు నియంత్రణను కోల్పోవడం, కొన్ని లోపాలు తొక్కిసలాటకు దారితీస్తున్నాయి. మతపరమైన సెంటిమెంట్లు, క్రమశిక్షణ లేకపోవడం, ఒక్కసారిగా జనం పోటెత్తడం వల్ల జన నియంత్రణ కష్టమవుతుంది.శిక్షణ పొందిన సిబ్బంది కొరత, సమన్వయం లేకపోవడం, సెక్టార్ల వారీగా సరిగ్గా మోహరించకపోవడం వంటివి అత్యవసర ప్రతిస్పందన ప్రయత్నాలను అడ్డుకుంటాయి. ఇరుకైన దారులు, బలహీనమైన వంతెనలు, అక్రమ ఆక్రమణలు వంటి అడ్డంకులను సృష్టించి, జనం ఒక్కసారిగా పోటెత్తడానికి దారితీస్తాయి. రియల్ టైమ్ క్రౌడ్ అనలిటిక్స్, జీపీఎస్ ట్రాకింగ్, ఏఐ ఆధారిత జన నియంత్రణ వ్యవస్థలు లేకపోవడం వల్ల సంక్షోభ ప్రతిస్పందన ఆలస్యం అవుతుంది చాలా మంది భక్తులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీని కారణంగా పర్యవేక్షణ లేని జన ప్రవాహం పెరిగి, సామర్థ్యం మించిపోయే సమస్యలు వస్తున్నాయి.తొక్కిసలాట వంటి ఘటనలను నివారించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్?డీఎంఏ) పలు మార్గదర్శకాలను తెలియజేసింది.జన అంచనా, నిర్వహణ: అధికారులు ఆశించిన జన సమూహం పరిమాణాన్ని అంచనా వేయాలి, ప్రవేశ ద్వారాలను నియంత్రించాలి, పాదచారుల రద్దీని క్రమబద్ధీకరించాలి.మౌలిక సదుపాయాలు, భద్రత: పటిష్టమైన బ్యారికేడ్‌లు, అత్యవసర ఎగ్జిట్? మార్గాలు, తగినంత వెంటిలేషన్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.భద్రత, నిఘా: జన సమూహ కదలికలను పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, శిక్షణ పొందిన భద్రతా సిబ్బందిని మోహరించాలి.అత్యవసర సంసిద్ధత: తక్షణ ప్రతిస్పందన కోసం వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక యూనిట్లను వ్యూహాత్మకంగా నియమించాలి. భయభ్రాంతులకు లోనవకుండా ఉండేందుకు సైన్‌బోర్డ్‌లు, హెల్ప్‌లైన్ నంబర్‌లు, రియల్ టైమ్ డిజిటల్ అప్‌డేట్‌ల ద్వారా హాజరైన వారికి అవగాహన కల్పించాలి.తొక్కిసలాటలను నివారించడానికి వ్యవస్థాపరమైన మార్పులు, సాంకేతికతను జోడించడం చాలా కీలకం. ఇప్పుడు అత్యవసరం.కఠినమైన ముందస్తు నమోదు: ప్రవేశ పరిమితులను నియంత్రించడానికి తప్పనిసరి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను అమలు చేయాలి.అధునాతన ఏఐ పర్యవేక్షణ: రియల్ టైమ్ క్రౌడ్ విశ్లేషణ కోసం, రద్దీని అంచనా వేయడానికి, జన సంచయాన్ని నివారించడానికి ఏఐ, డ్రోన్‌లను ఉపయోగించాలి. జన మనస్తత్వం, అత్యవసర ప్రతిస్పందనలలో నైపుణ్యం ఉన్న శిక్షణ పొందిన సిబ్బందిని, వాలంటీర్లను మోహరించాలి.సెక్టార్ల వారీగా జన నిర్వహణ, వన్-వే కదలిక మార్గాలు, ప్రత్యేక అత్యవసర లేన్లను అమలు చేయాలి. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికారులు, భద్రతా సిబ్బంది, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి తరచుగా తొక్కిసలాట ప్రతిస్పందన డ్రిల్స్‌ను నిర్వహించాలి. నివారణ అనేది చికిత్స కంటే ఉత్తమం!" భవిష్యత్తులో తొక్కిసలాటలు జరగకుండా నిరోధించడానికి చురుకైన జన నిర్వహణ, సాంకేతికత జోడింపు, కఠినమైన నిబంధనలు కీలకం. సమర్థవంతమైన విధానాల అమలు, వివిధ ఏజెన్సీల సమన్వయం ప్రాణాలను కాపాడుతుంది, ప్రజల సమావేశాలను సురక్షితంగా నిర్వహిస్తుంది.

# పెళ్లకూరు వద్ద విషాదం

- బైక్ ప్రమాదంలో తండ్రి, కుమారుడు మృతి




**పెళ్లకూరు, సూర్య వాస్తవం నవంబర్ 3:** శ్రీకాళహస్తి నుండి నాయుడుపేట వైపు బైక్‌పై ప్రయాణిస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమారుడు ఇద్దరూ దుర్మరణం చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఈ దారుణ ఘటనతో ఆ కుటుంబంలో కన్నీటి మునిగిన వాతావరణం నెలకొంది. వివరాల ప్రకారం, శ్రీకాళహస్తి నక్కదళితవాడకు చెందిన ఉలస సుబ్రహ్మణ్యం (27) అలియాస్ టోనీ, ఆయన కుమారుడు రూపేష్ (11) నాయుడుపేటలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా పెళ్లకూరు మండలం గుర్రప్పతోట సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే మృతి చెందగా, కుమారుడు రూపేష్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడిపోయాడు. వెంటనే స్థానికులు నాయుడుపేట సిహెచ్‌సి కి తరలించారు. అయితే అక్కడ అవసరమైన వైద్య పరికరాలు లేకపోవడంతో కాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో రూపేష్ కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాదకర సంఘటనపై పెళ్లకూరు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట సిహెచ్‌సికి తరలించారు. ఒకే కుటుంబంలో తండ్రి, కుమారుడు ఇద్దరూ ప్రాణాలు కోల్పోవడంతో బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు విలపిస్తూ రోదించారు. సిహెచ్‌సి వద్ద కనిపించిన ఆ దృశ్యాలు చూసిన వారందరికీ కంటి తడి పెట్టించాయి.

## జామియా మసీదు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**హిందూపురం, సూర్య వాస్తవం, నవంబర్ 3:** హిందూపురం జామియా మసీద్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఉత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం వాగ్బార్డ్ అధికారి గౌస్ మొద్దీన్ ఆధ్వర్యంలో ఎన్నడు లేని విధంగా ప్రశాంతంగా నిర్వహించారు హిందూపురం టూ టౌన్ సి ఏ కరీముల్లా, హిందూపురం కాజీ అబ్దుల్ మాలిక్ దామీద్ ఖాస్మి ఆధ్వర్యంలో చేపట్టారు. సందర్భంగా నూతనంగా సానీ ముత్వల్లిని లాటరీ పద్ధతి ద్వారా ఎన్నుకున్నారు. విధంగా ట్రెజరర్ కమిటీ మెంబర్లను వీరి సంవత్సరంలో ఎన్నుకొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ జామియా మసీదు అభివృద్ధికి కృషి చేస్తామని, వాగ్బార్డ్ ఆస్తులను కాపాడుతామని, హిందూపురం పట్టణంలో మత విద్వేషాలకు తావు లేకుండా అందరం కలిసి వెలిసి ఉండేందుకు కృషి చేస్తామన్నారు.

## నూతన రామాలయం ప్రారంభోత్సవం

- పూజలు నిర్వహించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి. సూర్య వాస్తవం, నవంబర్ 3:** రామాపురం మండలం, రాచపల్లె గ్రామ పరిధిలోని బాలిరెడ్డిగారిపల్లెలో ఆ గ్రామస్థుల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు, టిడిపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి దుశ్యాలవతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామాపురం మండల గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు టీడీపీ కార్యకర్తలతో మంత్రి సమావేశం



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, నవంబర్ 3:** మండలంలోని కస్తూరి రాజుగారిపల్లి పంచాయతీ లోని దేవాలయంపల్లిలో 5వ తేదీన కార్యకర్తలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండలంలో వైసిపి పార్టీని వీడి సుమారు 100 కుటుంబాలు మంత్రి సమక్షంలో టిడిపిలో చేరుతున్నారని ఈ సమావేశంకు నియోజకవర్గంలోని కార్యకర్తలందరూ హాజరవుతారని ఆయన తెలియజేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో పాటు ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు. మండలంలోని ప్రతి టిడిపి కార్యకర్త ఈ మహా బహిరంగ సభకు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి మాజీ ఎంపీటీసీ రాజేంద్రరెడ్డి సాదుల్లా టిడిపి మండల మైనార్టీ యువ నాయకుడు షేక్ ఆరీఫ్ బిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ భాస్కర్ బడుగు వాసుదేవుడు రవి ఆచారి ముక్తియర్ వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## 15 వరకు జన్ జాతీయ గౌరవ దిన వేడుకలు నిర్వహించాలి



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, నవంబర్ 3:** గిరిజన నాయకుడు స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముడా పేరున ఈనెల ఒకటో తేదీ నుంచి 15 తేదీ వరకు జన్ జాతీయ గౌరవ దినోత్సవం వేడుకలు నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ టీవీఎస్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో సభా భవనమందు అన్నిశాఖల అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన గిరిజన ప్రాంతాలను గుర్తించి ప్రభుత్వం వాటి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అలాగే లక్కిరెడ్డిపల్లి మండలంలోని లక్కిరెడ్డిపల్లి, ఎర్రగుడి గ్రామాలను ఎంపిక చేసామని ఈ గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. అంతే కాకుండా ఎక్కడైనా గిరిజన ప్రాంతాలు ఉంటే ఆ ప్రాంతాలు అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆయన అన్నారు. ప్రతి అధికారి గిరిజన ప్రాంతాలపై దృష్టి సారించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారిని తేజస్వి, ఎంపీడీవో రెడ్డయ్య ఈవోపీఆర్డి ఉషారాణి పంచాయతీ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి నాగమణి రజనీస్ రెడ్డి వెంకటరమణ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతపై ఎన్ఎస్ఎస్ ర్యాలీ




**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 3:** పట్టణంలోని ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 స్పెషల్ క్యాంప్ ప్రత్యేక శిబిరం 3వ రోజులో భాగంగా ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో అక్షరాస్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించి కాలనీవాసులకు అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్చాలి, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. అందరికీ విద్య అనే నినాదాలతో ర్యాలీ చేశారు, విద్య పై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ రఘునాథ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు, రాజీవ్‌కాలనీ పాఠశాల ఉపాధ్యాయులు మరియు కళాశాల అధ్యాపకులు బాల మోహన్, శ్వేత, ధనమ్మ, నూరిన్ తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 3:** గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీలో రూ. లక్షల రూపాయల గ్రామ పంచాయతీ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సోమవారం కూటమి నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంటనే పనులుప్రారంభించి, ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, గిరిధర్ గౌడ్, మండల టీడీపీ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, షేక్ అజ్మతుల్లా, జయరామ్, బీరే వేణుగోపాల్ రాయల్, సద్దాం,సుబ్బరాయుడు, జనసేన వెంకటేష్, ప్రకాష్,రంగనాథం, మల్లికార్జునతోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీల్లో విజేతలకు అభినందన



**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 3:** ఏలూరులోని జడ్పీహెచ్ హైస్కూల్లో నవంబర్ 1. 2 తేదీలలో జరిగిన ఎస్ జి ఫ్ అండర్ 17 బాల బాలికల తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించారని జిల్లా కార్యదర్శి పి.అఖిల్ తెలియజేశారు. మాస్టర్స్ తైక్వాండో క్లబ్ క్రీడాకారిణులు తమ అంకితభావం, క్రమశిక్షణతో రాణించారు. మాస్టర్ ఉయ్యాల పవన్ కుమార్, ఆంజనేయులు, వినోద్, మరియు ఎస్కే అష్రాఫ్ శిక్షణలో, బి. దీపిక (68 కిలోలు) రజత పతకం, సిహెచ్ ప్రశాంతి (59 కిలోలు) కాంస్య పతకం గెలుచుకున్నారు. విజేతలను, శిక్షకులను గ్రేటర్ నెల్లూరు డిస్ట్రిక్ట్ తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ మనీషా, ప్రధాన కార్యదర్శి పి.అఖిల్ అభినందించారు.



## ఉచితంగా ఉసిరి మొక్కల పంపిణీ

**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, నవంబర్ 3:** అనంతపురం పట్టణంలో కార్తీక రెండవ సోమవారం స్థానిక శ్రీనివాస్ నగర్ శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో దాత హనుమంతు సహాయ సహకారాలతో 600 ఉసిరి మొక్కల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ.. అనంతపురంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంతోమంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఉసిరి మొక్కలు తీసుకువెళ్లారు ప్రతి ఒక్కరికి అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ మహా శంకరుని ప్రార్థిస్తూ శ్రీవారి సేవకులు ఉత్సాహంగా ఈ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు ప్రసాద్, అనిల్, ముఖేష్, శివ , సురేష్ ,ప్రకాష్, శ్రీనివాస్ రావు, సుంకిరెడ్డి, నాగరాజు, రాజేష్ వీరితోపాటు సనాతధ ధర్మం కమిటీ సభ్యులు మహేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.



### బాలల సంరక్షణ కేంద్రాలను

## తరచూ తనిఖీ చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ





**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, నవంబర్ 3:** జిల్లాల ప్రస్తుతం ఉన్న బాలల సంరక్షణ కేంద్రాలను సంబంధిత శాఖ అధికారులు తనిఖీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో బాలల సంరక్షణ కేంద్రాల జిల్లా స్థాయి సిఫారసు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్ పర్సన్ రాజ్యలక్ష్మి మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి అరుణ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డిపిఓ ఖలీల్, డిసిపిఓ మంజునాథ్ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాలలో బాలలకు సక్రమంగా పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు.అలాగే ఆరోగ్య రక్షణ మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని 10 అర్హత కలిగిన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్లకు సంబంధించి జిల్లాస్థాయి సిఫారసు కమిటీ ఆమోదచర్యలను తీర్మానించింది. గుంతకల్లు కేంద్రానికి సంబంధించి పూర్తిస్థాయిలో కేంద్రాన్ని తనిఖీ చేసి తగిన వివరాలతో తదుపరి కార్యాచరణ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. పిల్లల సంరక్షణ బాధ్యతల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి సమస్యలు లేకుండా బాలల సంరక్షణ కొరకు అవసరమైన మేరకు చర్యలుతీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లైసెన్స్ కొరకు 11 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో ఈరోజు 10 మందికి ప్రొవిజన్ రిజిస్ట్రేషన్ ప్రభుత్వ నియమ నిబంధన మేరకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన గుంతకల్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ కు సంబంధించి దరఖాస్తును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా కేంద్రాల నమోదు కానీ పిల్లల సంరక్షణ కేంద్రాలు ఉండకూడదని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. పిల్లల సంరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని పిల్లల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రాల పనితీరు మంచి వాతావరణంలో కొనసాగించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కేంద్రాల పనితీరు పై ఫిర్యాదులు రాకూడదని ఆయా కేంద్రాల నిర్వాణ సరిగా లేదని ఫిర్యాదులు వస్తే వాటిని రద్దు చేస్తామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

### నాబార్డ్ సేవలను ఉపయోగించుకుని

# రైతులు జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలి

### డీసీఎంఎస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై నాగేశ్వరరావు యాదవ్






**డోన్, సూర్య వాస్తవం, నవంబర్ 3:** డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలంలో సొసైటీ ఫర్ రూరల్ అండ్ ఎకో డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి మరియు ప్యాపిలి సింగిల్ విండో సొసైటీ సీఈఓ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్యాపిలి సింగల్విండో సొసైటీ డైరెక్టర్ రవీంద్ర, పిఆర్ పల్లె నాయకులు ఎంపిటిసి నెంబరు శ్రీరాములు, ఎక్స్ సర్పంచ్ నాగేశ్వరావు, రామాంజనేయులు, పల్లె జయరామిరెడ్డి, అల్లె శ్రీరామ్రెడ్డి, ప్యాపిలి మండల నాయకులు గొల్ల రామ్మోహన్, జక్కసానిగుంట్ల మహేష్, పోదొడ్డి పుల్లారెడ్డి, రాంపురం నాగేశ్వరరావు, జక్కసానిగుంట్ల ఆదిరెడ్డి, జానకిరాము, నాగేంద్ర, రాంపురం రమేష్, గుడిపాడు శంకర్, పిఆర్ పల్లి గ్రామ ప్రజలు నాయకులు, రైతులు మరియు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నాబార్డు సేవల ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక సాక్షరత ద్వారా




భారత ప్రభుత్వం వారి సాంఘిక భద్రత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు స్వచ్ఛంద సేవా సంస్థలకు ఈ బాధ్యత అప్పజెప్పడం జరిగింది. స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి పథకం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను వినియోగించుకుని రైతులు ప్రకృతి వైపరీత్యాల వలన తెగుళ్లు మరియు ఇతర వ్యాధుల వలన నమోదు కాబడిన పంటలకు ఫసల్ బీమా సౌకర్యం ద్వారా నష్టపోయిన రైతులకు ఆర్థిక చేయూత కల్పిస్తారు అలాగే నూతన వ్యవసాయ పద్ధతులు ప్రోత్సాహం ద్వారా వారి ఆదాయ స్థిరీకరణకు పంట నష్టం జరిగినప్పుడు విస్తృత ప్రయోజనాల పంట బీమా పథకాన్ని అమలు చేయుటకు ఉపయోగపడుతుంది. ఆర్థిక మరియు అక్షర సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమంలో నాబార్డ్ వారి ద్వారా రైతులకు వ్యవసాయ రుణాలు, క్రాఫ్ట్ లోన్లు, అకౌంట్ హోల్డర్స్కి సంవత్సరానికి 330 రూపాయలు కడితే నాలుగు లక్షల ఇన్సూరెన్స్ అందించడం జరుగుతుంది. అలాగే పశువులకు 300 ఇన్సూరెన్స్ కడితే, మూడు సంవత్సరాలలో పశువులకు ఏదైనా హాని జరిగి చనిపోతే ఒక పశువుకు 15000/- చెల్లించడం జరుగుతుంది. ఊరి ప్రజలు ఒక స్థలాన్ని కేటాయిస్తే వారి పశువులకు, రైతులు పంటలు అమ్ముకోవడానికి నాబార్డ్ సంస్థవారు ఒక షెడ్డుని ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్క రైతు ఈ సేవలను వినియోగించుకొని వారి జీవనోపాధిని మెరుగుపరచుకుంటారని తెలియజేశారు. అనంతరం కొన్ని కారణాల వల్ల ఇంకా పెన్షన్ తీసుకుని వారికి ఎన్టీఆర్ భరోసా ఫించను పంపిణీ చేయడం జరిగింది.

# అడవి పందుల నుంచి పంటలను రక్షించండి

### ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** అన్నమయ్య జిల్లాలో అడవి పందుల బెడద నుండి రైతులు సాగుచేసిన పంటలకు రక్షణ కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం అయన ఏపీ రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాథ నాయుడుతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లి, తమ్మళ్ళపల్లి,రాయచోటి ప్రాంతాలలో రైతులు సాగుచేసిన పంటలపై రాత్రి సమయాలలో దాడులు చేస్తూ పంటలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధానంగా రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి, రామాపురం, వీరబల్లి, సుండుపల్లె మండలాలలో రైతులు సాగు చేసిన వరి పంట, వెరుసెనగ పంటలను నష్టం చేస్తున్నాయని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా అడవి పందులు బారి నుండి రక్షణ కల్పించాలంటూ ఫారెస్ట్ అధికారులకు విన్నవించినా ఫారెస్ట్ అధికారులు స్పందించక పోవడంతో రైతులు తీవ్రమైన నష్టానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు అడవి పందుల దాడిలో నష్టపోయిన రైతుల పంటనష్టంపై సంబంధిత అధికారులు ఆయా మండలాలలో సర్వే చేయాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలోని రైతులు ఒక వైపున కరువుతో మరొక వైపున అకాల వర్షాలతో సాగు చేసి పంట కూడా నష్టపోతున్నారన్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైతులు చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ రైతుకు కావలసిన విత్తనాలు,మందులు ఇంతవరకు చేకూరడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 90శాతం సబ్సిడీతో విత్తనాలు, మందులు రైతులకు అందించేందుకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.




# టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కిల్ కాంపిటీషన్స్ పోటీలు








**పామిడి, సూర్య వాస్తవం, నవంబర్ 3:** పామిడిలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిది మరియు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం స్కిల్ కాంపి టీషన్స్ జరిగింది. ఒకేషనల్ కోర్సులో ఉన్న విద్యార్థులకు ఈపోటీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంనికి విద్యార్థులకు చురుగ్గా పాల్గొని ఎలక్ట్రానిక్స్ తో ప్రస్తుత పరికరాలు పనితీరు వాటి అమరిక, మరియు ఉపయోగాలు, ఫుడ్ ప్రాసెసింగ్ నందు ఆహార పదార్థాల తయారీ ప్రక్రియ మరియు ఆటోమోటివ్లో ఇంజన్ మోటార్ పనితీరు మరియు వాటి పరికరాలు పనితీరు గురించి విద్యార్థులకు కాంపిటీషన్స్ జరిగినవి. ఈ కార్యక్రమంలో ప్రతి ట్రేడ్ సంబంధించిన విద్యార్థులకు ప్రథమ మరియు ద్వితీయ విజేతలకు ప్రధానోపాధ్యాలు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. తదుపరి ఈ విజేతలకు ఈ నెల 7న జరగబోయే జిల్లా స్థాయి కాంపిటీషన్ కు ఈ విద్యార్థులు హాజరు కానునారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కె.రామకుమార్, విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

# 9 మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ఎక్సైజ్ ఈఎస్ గోవింద నాయక్

**శ్రీ సత్యసాయిజిల్లాబ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** శ్రీ సత్య సాయి జిల్లాలో నూతనంగా 9 మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎక్సైజ్ శాఖ ఈఎస్ గోవింద నాయక్ పేర్కొన్నారు. జిల్లాలోని బత్తలపల్లి, ముదిగుబ్బ, చెన్నేకొత్తపల్లి, కొత్తచెరువు, చిలమత్తూరు, అమరాపురం, గుడిబండ, మడకశిర రూరల్లో రెండు దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు తమ దరఖాస్తులను నేటి నుంచి ఈనెల 10వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తులను ఆన్లైన్లో అప్లై చేయాలని నాన్ రిఫండబుల్ నగదుగా రెండు లక్షల రూపాయలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. మద్యం దుకాణాలకు వచ్చిన దరఖాస్తులను ఈనెల 12వ తేదీన జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఓపెన్ చేసి డ్రా తీయబడునని వివరించారు.



# జిల్లా కలెక్టరు చొరవతో సమస్య పరిష్కారం

## హర్షం వ్యక్తం చేసిన అర్జీదారు - కలెక్టరును సన్మానించిన బూదిలి గ్రామస్తుడు టి రాజశేఖరప్ప



**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** ప్రజల సమస్యలను అవగాహన చేసుకుని సమస్య మూలాలలోకి వెళ్లి వాటిని పరిష్కరించడానికి బాధ్యతగా కృషి చేసిన అధికారుల పట్ల కృతజ్ఞతతో పాటు ప్రభుత్వం పట్ల కూడా ప్రజలలో ఒక భరోసా, విశ్వాసం ఏర్పడుతుంది. ఇందుకు నిదర్శనంగా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ చూపిన చొరవతో.. గోరంట్ల మండలం బూదిలి గ్రామంలో సంవత్సరాలుగా నెల కొన్న భూమి సమస్యకు పరిష్కారం లభించి నందుకు అర్జీదారుడు టి రాజశేఖరప్ప తన సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. గోరంట్ల మండలం బూదిలి గ్రామ నివాసి టి రాజశేఖరప్ప... 1942 నుండి తమ అనుభవంలో సర్వే నెంబరు 153 లో 1.75 ఎకరాల భూమిని నేటి వరకు సాగు చేసుకుంటున్నారు. అయితే ఈ భూమిని గతంలో 2022లో కొంతమంది ప్రోద్బలంతో 1బి అడంగల్ లో ఇతరుల పేరు చేర్చినారు. దీనిపై 2022 జనవరి 21 నుంచి పలుమార్లు కలెక్టరేట్లో జరిగిన స్పందన మరియు పిజిఆర్ఎస్ లలో వన్ బి అడంగల్ లో ఇతరుల పేరును తొలగించి తన పేరును చేర్చాలని టి రాజశేఖరప్ప పలుదఫాలుగా అర్జీలు ఇచ్చారు. అలాగే సంబంధిత ఆర్డీవో మరియు తాసిల్దారులకు కూడా అర్జీలు ఇచ్చారు. అయినా అతని సమస్య పరిష్కారం కాలేదు. 87 సంవత్సరాల వయసులో తిరగలేక అలసిపోయి నిరాశతో ఆరోగ్యం కూడా క్షమించిందని తన ఆవేదనను గమనించి తన సమస్యను పరిష్కరించాలని వేడుకొంటూ గత అక్టోబర్ 13వ తేదీన కలెక్టరేట్లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు అర్జీని సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్.. ఆర్డిఓ మరియు ఎమ్మార్వోలకు సమస్యను తొలిగిన పరిష్కరించేలా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆర్డిఓ ఎమ్మార్వో టి రాజశేఖరప్ప సమస్యను పరిష్కరించారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ తన సమస్యను తాను వచ్చిన కొద్ది కాలంలోనే పరిష్కరించేందుకు చొరవ చూపి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నేటి పిజిఆర్ఎస్ లో కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ను అర్జీదారు టి రాజశేఖరప్ప శాలవతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్య సాహసాలకు ప్రతీకలు గైడ్ కెప్టెన్లు

## బాలికల ఎదుగుదలకు ప్రేరణగా నిలవాలి - లీడర్ ఆఫ్ ది కోర్స్ కస్తూరి సుధాకర్ వెల్లడి







**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** బాలికలకు ఆదర్శప్రాయులు, ధైర్యసాహసాలకు ప్రతీకలు గైడ్ కెప్టెన్లని శిక్షణలో పాల్గొన్న లీడర్ ఆఫ్ ది కోర్స్ కస్తూరిసుధాకర్ అన్నారు. రాయచోటిలోని డైట్లో సోమవారం నుండి ప్రారంభమైన బేసిక్ గైడ్ కెప్టెన్ల 7 రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సంద ర్భంగా గైడ్ కెప్టెన్లను ఉద్దేశించి మాట్లాడుతూ బాలి కల్లో సేవాభావం, క్రమశిక్షణ, ధైర్యం, సాహసం వంటి మానవీయ విలువలను పెంపొందించడంలో గైడ్ కెప్టెన్ల పాత్ర ఎనలేనిదన్నారు. వారు కేవలం శిక్షకులు మాత్రమే కాకుండా, బాలికలకు ఆదర్శంగా నిలిచి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అడ్వాన్స్ గైడ్ కెప్టెన్లు సుజాత, జిల్లాలోని 55 మంది బేసిక్ గైడ్ కెప్టన్లు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనపై పోస్టరు ఆవిష్కరణ




**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** సోమవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై రూపొందించబడిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17 నుండి 30 వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. అంగవైకల్య నివారణకు ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కుష్టు వ్యాధిపై ప్రజల్లో అవగా అపోహలు తొలగించి వారికి క్రమం తప్పకుండా చికిత్స అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలను గుర్తించి వైద్య సేవలు అందిస్తే వ్యాధి పూర్తిగా నయమవుతుందని జిల్లాలోని ప్రతి ఒక్కరికి క్రుణంగా కృషి వ్యాధి పరీక్షలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ డిఎంహెచ్ఓ లక్ష్మీ నరసయ్య, జిల్లా టిబి అధికారి రాధిక, మెడికల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

## మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 3:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం ఆయన స్థానిక వైసీపీ నాయకులతో కలిసి నాయుడుపేట మున్సిపాలిటీ లోని 19,20 వార్డుల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఐసీడీఎస్ ఆధ్వర్యంలో

# అత్యవసర సేవలపై అవగాహన




**ఆత్మకూరు, సూర్య వాస్తవం, నవంబర్ 3:** ఆత్మకూరు మండలంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు లావణ్య, శ్రీవాణి ఆధ్వర్యంలో అత్యవసర సేవలకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన టోల్ ఫ్రీ నంబర్లపై సోమవారం అవగాహన కల్పించారు. ఇందుకు సంబంధించి రూపొందించిన పోస్టర్లను ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, తహసీల్దార్ లక్ష్మీనాయక్, ఎంఈఓ నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ముఖ్యంగా చైల్డ్ హెల్ప్- 1098, మహిళా హెల్ప్ లైన్ - 181, పోలీస్- 100, అత్యవసర సేవలు - 112, అంబులెన్స్ - 108, ఆరోగ్య సూచనల కోసం - 104, సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం - 1930, అగ్నిమాపక సర్వీసులు - 101, గ్యాస్ లీకేజీ ఫిర్యాదుల కోసం - 1906, రోడ్డు ప్రమాదాల సమయంలో సాయం కోసం - 1073 గురించి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తయారు చేయించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకొని, ఆలోచింపజేస్తున్నయని ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, తహసీల్దార్ నాయక్ కితాబునిచ్చారు. కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ దాస్, ఆర్. డబ్ల్యూ.ఎస్ ఏఈ శివకుమార్, మహిళా పోలీసు అనూరాధ పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొని గాయపడిన వ్యక్తి మృతి



**మదనపల్లె, సూర్య వాస్తవం, నవంబర్ 3:** ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న హెూమియోపతి కాంపౌండర్ సోమవారం మృతి చెందాడు. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం సిటియంకు చెందిన విజయ్ కుమార్ (50) తరిగొండ హెూమియోపతి ఆస్పత్రిలో కాంపౌండర్ గా పనిచేస్తున్నాడు. గతనెల 25న సొంతపనిపై ద్విచక్ర వాహనంలో మదనపల్లెకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో కొత్తవారిపల్లె వద్ద చింత చెట్టును ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడిన విజయ్ కుమార్ తిరుపతిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని సీఐ తెలిపారు.

### బూదిలివాండ్లపల్లి గ్రామానికి

# రోడ్డు సౌకర్యం కల్పించండి

- ఇద్దరు రైతులు అడ్డుకుంటున్నారని గ్రీవెన్స్‌లో గ్రామస్తుల ఫిర్యాదు



**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 3:** పూర్వకాలం నుండి కదిరి గోరంట్ల ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు నుండి బూదిలీ వాండ్లపల్లి గ్రామానికి బండి బాట ఉండడంతో రాకపోకలు కొనసాగిస్తున్నామని అయితే ఇద్దరు రైతులు తమ పట్టా భూమిలో రోడ్డు ఉందని ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. తమకు యధావిధిగా రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతలమయం కావడంతో వాహన రాకపోకలు ఇబ్బందికరంగా మారి రోడ్డు బురదగుంటగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో గ్రామస్తులు జెసిబి వాహనం ద్వారా గుంతలు పూడ్చుతుండగా ఇద్దరు రైతులు దుర్భాషలాడి అడ్డుపడుతున్నారని రోడ్డు లేదని గ్రామంలోకి వెళ్ళనివ్వకుండా అడ్డుకుంటున్నారని తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు,ఇప్పటికే గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైన ఇద్దరు రైతుల వల్ల రోడ్డు పనులు ఆగిపోయాయని వెంటనే పూర్వకాలం నుండి కొనసాగిస్తున్న రోడ్డును యధావిధిగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు దీంతో వెంటనే పరిశీలించి న్యాయం చేస్తామని తహసిల్దార్ మారుతి హామీ ఇచ్చారు.

# ఆత్మహత్యకు యత్నించిన రైతు మృతి



**మదనపల్లె, సూర్య వాస్తవం, నవంబర్ 3:** మదనపల్లె మండలంలో ఆత్మహత్యకు యత్నించిన రైతు మృతి చెందినట్లు తాలూక సీఐ కళవెంకటరమణ తెలిపారు. మదనపల్లె మండలం, సీటీఎం గ్రామం, చిలకవారిపల్లికి చెందిన చినిగేపల్లి రమణయ్య(56) కుటుంబ సమస్యలతో శనివారం పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడటం తెలిసిందే. కాగా విషం తాగిన బాదితున్ని కుటుంబీకులు అదే రోజే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో డాక్టర్లు రుయాకు రెఫర్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని సీఐ తెలిపారు.

Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in



## వెలిగల్లు ప్రాజెక్టు నీటితో తాగునీటి సమస్యకు
# శాశ్వత పరిష్కారం చూపాలి

- సీపీఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, నవంబర్ 3:** లక్కిరెడ్డిపల్లి వెలిగల్లు ప్రాజెక్ట్ నీళ్ల ద్వారా మూడు మండలాలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపచ్చని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు.సోమవారం వెలిగల్లు ప్రాజెక్టు కాల్వ ద్వారా నీళ్లు దొరిచేరువుకు వస్తున్న సందర్భంగా శ్రీ మాతాంగి మహాపీఠం పీఠాధిపతులు నందగిరి స్వామి, లక్కిరెడ్డిపల్లి మాజీ జెడ్పిటిసి గొర్ల మోహన్‌రెడ్డితో కలిసి జలహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన వెలిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీళ్లు రావాలంటే పెండింగ్ లో ఉన్న హంద్రీనీవా ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైతాంగం చాలా నష్టపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకొని పిల్ల కాల్వలు ఏర్పాటు ద్వారా గాలివీడు,లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాల్లోనే 24 వేల ఎకరాలకు సాగునీరు తోపాటు మూడు మండలాల్లో అన్ని గ్రామాలకు తాగునీటి శాశ్వత పరిష్కారం చూపొచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు చంద్రమోహన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బాబు సిద్దిగాళ్ళ రమణయ్య, వెంకటేశు చంటి తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్ అసెంబ్లీ సమావేశాలకు మాసాపేట విద్యార్థిని ఎంపిక



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** స్థానిక మాసాపేట పి.యం.సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నాగూరు సుష్మాతాజ్ 'భారత రాజ్యాంగం'పై జరిగిన క్విజ్ పోటీలో రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో నిలిచింది. తదుపరి 26 -11-2025న రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విద్యార్థి ఎమ్మెల్యేగా పాల్గొనబోతున్నది. తమ పాఠశాల విద్యార్థిని ఈ స్థాయికి చేరినందుకు ఎంతో సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ బాబు అన్నారు. ప్రగతిశీల ఆలోచనలను పాదుగొల్పి నవతరానికి నవీన నైపుణ్యాలను అలవరచడం చదువు లక్ష్యమని దానిని పరిపూర్ణంగా అందిస్తున్న తమ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరు అభినందనీయులని ఆయన అన్నారు. నాగూరు సుష్మా తాజ్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జానకి, రమాదేవి ,రమణయ్య నాయక్ లు ఇచ్చిన శిక్షణ, ప్రోత్బలమువల్లే తను అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో ప్రథమంగా నిలిచానని అన్నది. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుగవాసి ఆనందబాబు వంట ఏజెన్సీ అధ్యక్షులు కారం శెట్టి గిరి మరియు పాఠశాల విద్యా కమిటీ మెంబర్లు తమ విద్యార్థి పాఠశాలకు తెచ్చిన గుర్తింపు మరవరానిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే విజయశ్రీకి ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వానం



**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 3:** నాయుడుపేట ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని కోరుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 9వ తేదీన నాయుడుపేట ఏఎంసీ కార్యాలయంలో పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం జరుగునున్న నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీని సోమవారం ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి, సన్మానించి, ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కె.గోపాలకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్లు గోను బాబు, చెందేటి సుజాత, తుపాకుల కన్నెమ్మ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సంపూర్ణమ్మ, పలువురు డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ మంచి జరగాలి



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** అన్నమయ్య జిల్లా కురవ సంఘం అధ్యక్షులు తరిగొండ ఈశ్వరయ్యవారి సతీమణి గురప్పగారిపల్లి సర్పంచ్ విజయలక్ష్మిలు సోమవారం తిరుపతిలోని స్వామివారిని దర్శించు కున్నారు.అదేవిధంగా అన్నమయ్య జిల్లాలోని ప్రజల ఆయురారోగ్యాలు చల్లగా చూడాలని స్వామివారిని కోరుకున్నటు తెలిపారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్నవి, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలిపెట్టకుండా నిర్ణయాత్మకమైన చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్నవి, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలి పెట్టకుండా నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరిం చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో,బియాండ్ ఎస్-ఎల్ఎలోకి వెళ్లకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని తెలిపారు.ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్.ఎల్.ఏ. దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో కూడిన పరిష్కార మార్గం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరుశాతం పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్స్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం రాయచోటి టౌన్ లో నివాసం ఉండు మండ్ల చలపతి భార్య ముద్ల అనుసూయ నాకు రాయచోటి మునిసిపాలిటి లోని 580/1-రాయచోటి గ్రామ పొలంలో సర్వే నెం-581/2%జ% యీ రెండు నంబర్ల పైకి 216 చ. గజాలు భూమి కలదు.తేది. 04-04-2014 న రాయచోటి సబ్ రిజిష్టర్ వారి ఆఫీసులో డి. నెంబర్. 1276/2014 న నా పేరున రిజిస్టర్ కాబడి ఉన్నది. నా అనుభవంలోనే ఉన్నదని, కానీ ఇద్దరు వ్యక్తులు దౌర్జన్యంగా నా స్థలం ఆక్రమించి ఈ స్థలం మాది అని వారు అక్రమించడం జరిగిందని,నేను ఓంటరి మహిళనని నాభర్తకు ఆరోగ్యం సరిగా లేదు. నా మీద దౌర్జన్యం చేసిన వారిని విచారించి, నా స్థలాన్ని నాకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. రామాపురం మండలంలోని గోపడి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కసిరెడ్డి గారి పల్లి కు చెందిన మూడే యశోద మా గ్రామంలో అన్ని ఇండ్లకు కరెంటు సౌకర్యం ఉన్నదని మా ఒక్క ఇంటికి మాత్రం కరెంటు సౌకర్యం లేదని విద్యుత్ అధికారులను కరెంటు సౌకర్యం కొరకు సంప్రదించగా వారు 38,843 రూపా యలు కట్టినట్లయితే కరెంటు సౌకర్యం కల్పించగలమని తెలిపారని, నేను పేదరాలేనని ఇంత డబ్బు కట్టలేమని తమరు మా పరిస్థితిని గమనించి మాకు కరెంటు సౌకర్యం కల్పించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. గాలివీడు మండలం అరవీడు గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డివారిపల్లి కు చెందిన అరవీటి సుగుణాకర్‌రెడ్డి నేను చాలా బీదవాడిని, ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని, నేను రేషన్ కార్డు కొరకు పలుమార్లు మండల తాసిల్దార్, ఆర్ ఐ, వి ఆర్ ఐ ఓ లకు పలుమార్లు దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని ఇంతవరకు మంజూరు చేయలేదని తమరు నాపై దయతో రేషన్ కార్డును ఇప్పిం చవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. రైల్వే కోడూరు మండలం, కె. బుడుగుంట పల్లి కు చెందిన చిన్న అంజనమ్మ తన కుమారుడు శ్రావణ్ కుమార్ కు నడుము కాళ్లు చేతులు పనిచేయవని, మాటలు కూడా రావనితమరు దయతో ఇప్పటివరకు ఎలాంటి పెన్షన్ రావడంలేదని తమరు ఈ విషయాన్ని పరిశీలించి వికలాంగుల పెన్షన్ ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. రాయచోటి మండలం యండ పల్లి కు చెందిన వెంకటమ్మ ప్రభుత్వం వారు 2020 వ సంవత్సరంలో సర్వేనెంబర్ 401-3 ప్లాట్ నెంబర్ 18 నందు నాకు ఇంటి జాగాను కేటాయించడం జరిగిందని, కానీ ఇప్పటివరకు రెవెన్యూ శాఖ అధికారులు నా స్థలాన్ని చూపడం లేదని తమరు ఈ విషయాన్ని వెంటనే పరిశీలించి కేటాయించిన స్థలాన్ని ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కి వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి ఆధ్యాత్మిక శోభ చాటేలా
# సత్యసాయి శత జయంత్యుత్సవాలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ - పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్**

**భక్తులు అసౌకర్యానికి గురి కాకుండా ముందస్తు ఏర్పాట్లను చేయాలి : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**శ్రీ సత్యసాయిజిల్లాబ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** ప్రపంచానికి ఆధ్యాత్మిక శోభ చాటేలా శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో "శ్రీ సత్య సాయి శతజయంతి" ఉత్సవాల ఏర్పాట్లపై ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 11న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. ఆయా శాఖలు ఏ ఏ పనులు చేపట్టారు, వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు, అదనంగా నిధులు ఏ మేరకు అవసరము, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, మానవ వనరులు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, భద్రతా చర్యలు, మౌలిక వసతులు కల్పన తదితరాలపై అధికారులకు స్పష్టత ఉండాలని ప్రణాళిక మేరకు కార్యాచరణను అమలు చేయాలన్నారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. సంస్కృతి, సంప్రదాయం, భక్తి భావం వెల్లి విరిసేలా ఇక్కడికి విచ్చేసిన భక్తులు, ప్రజలకు ఆతిథ్యం ఉండాలన్నారు. ప్రతి శాఖ బాధ్యతాయుతంగా శ్రద్ధగా పని చేయాలన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి. పారిశుధ్యనికి ఎంతమంది కార్మికులను నియమిస్తున్నారు, ఉన్నవారి సంఖ్య, అదనంగా ఎంతమంది కావాలి, ఎన్ని ట్రాక్టర్లు ఉన్నాయి, కాంపాక్టర్, డస్ట్ బిన్స్ అందుబాటుపై మున్సిపల్ కమిషనర్ తో వివరాలను అడిగి తెలుసుకున్నారు. కదిరి ధర్మవరం హిందూపూర్ నుంచి కూడా పారిశుధ్య కార్మికులను తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలకు వచ్చిన వారికి వసతి భోజనాలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పంచాయితీకి సంబంధించి 8 ఏరియాలను గుర్తించారని ప్రధానంగా డస్ట్ బిన్స్, పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని



పంచాయతీ అధికారికి సూచించారు. రోడ్లమీద చెత్తాచెదారాలు లేకుండా పరిసరాలన్నీ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఆహార కేంద్రాల వద్ద డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసి పారిశుధ్యం నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ పబ్లిక్ హెల్త్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. గుర్తించిన ప్రదేశాలలో త్రాగునీటి డ్రమ్ములను ఏర్పాటు చేసి 24/7 ప్రకారం షిఫ్టులవారీగా సిబ్బందిని నియమించాలన్నారు. అలాగే 11 పార్కింగ్ ప్రదేశాలలో .. ఒక్కొక్క చోట పది చొప్పున తాత్కాలిక మరుగుదొడ్లను, నీటి వసతి, లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ అండ్‌బి చేపట్టిన సిసి రోడ్ల ప్రగతిపై సమీక్షించారు. ఈనెల 12లోగా అన్ని పనులు పూర్తి చేయాలని, అలాగే బారికేడింగ్, వివిఐపి మూమెంట్, వెస్టిగేటు ప్రదేశాలలో బార్కేడింగ్ ఉండాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో, పట్టణంలో అవసరమైన ప్రతిచోట లైటింగ్ ఏర్పాటు తప్పని సరిగా ఉండాలనిసూచించారు.రెవిన్యూ, పోలీస్, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్య శాఖలో ఒకబృందంగా పార్కింగ్ ప్రదేశాలలో తీసుకుంటున్న చర్యలు ఎంట్రీ ఎగ్జిట్ లపై మూడు రోజుల్లోగా నివేదిక సమర్పించాలన్నారు. అదనంగా విద్యుత్ శాఖ సిబ్బందిని ఏర్పాటు చేసుకొని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు పలు సూచనలు చేశారు. ఆర్టీసీ ద్వారా ఏ రోజు ఎన్ని బస్సులు ఎక్కడెక్కడ నుంచి వస్తాయని ప్రణాళిక ప్రకారం కార్యాచరణను అమలు చేయాలన్నారు. చిత్రావతి నదిలో నిర్వహించే తెప్పోత్సవానికి స్విమ్మర్లు బోట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, ఒక ఎస్డిఆర్ఎఫ్ బృందం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులతో ఒక ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిచోట సూచిక బోర్డులు ఏర్పాటు ఉండాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో ఎస్ పి ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... ఉత్సవాలకు సంబంధించి పటిష్టంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూట్ మ్యాపులు, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు, భద్రత ఏర్పాట్లు, డ్రోన్ పర్యవేక్షణ, క్యూ మేనేజ్మెంట్, వాహనాల మూమెంట్లపై చర్చించి తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా భక్తులు వస్తారు. పుట్టపర్తిని చాలా సుందరంగా తీర్చిదిద్దాలి. పట్టణంలోని ఆర్అండ్బి పిఆర్, మున్సిపల్ రోడ్ల పక్కన పిచ్చి మొక్కల తొలగించాలని, పాట్ హెూల్స్ అన్ని పూర్తి చేయాలని, వీధులలో బ్లీచింగ్ చేయాలన్నారు. డివైడర్స్, చిత్రావతి పొడవునా, చెక్ డ్యాములకు పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. అలాగే పట్టణంలోని షాపులు కూడా పెయింటింగ్ చేసుకునేలా యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసయ్య, పిఆర్ ఎస్ఈ మురళీమోహన్, డిపిఓ సమత, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ నరసింహ, విద్యుత్ ఎస్ఈ సంపత్ కుమార్, డిఎంహెచ్వో ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ మధుసూదన్, ఆర్ అండ్ బి, ఫైర్, ఉద్యానవనం, వివిధ శాఖల జిల్లా అధికారులు సత్యసాయి ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ‘ఫీనిక్స్’.. మా అబ్బాయికి మంచి ఆరంభం

## హీరో విజయ్ సేతుపతి



విజయ్ సేతుపతి తనయుడు సూర్య సేతుపతి హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ‘ఫీనిక్స్’. స్టంట్ మాస్టర్ అనల్ అరసు దర్శకత్వం వహించారు. ఏకే బ్రేవ్‌మ్యాన్ పిక్చర్స్ బ్యానర్ పై రాజలక్ష్మి ‘అన్ల్’ అరసు ఈ సినిమాని నిర్మించారు. ఇప్పటికే తమిళంలో విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఈ చిత్రం తెలుగులో ఈనెల 7న రిలీజ్ కానుంది. ఈ సందర్భం మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ,’ఈ వేడుకకు వచ్చిన దర్శకుడు గోపీచందికి థ్యాంక్స్. నేను ‘జవాన్’ సినిమా చేస్తున్నప్పుడు అనల్ అరసు మాస్టర్‌ని కలిసాను. అప్పుడు ఈ కథ చెప్పారు. మా అబ్బాయి ఇందులో నటించాలని అన్నారు. మీ ఇద్దరు మాట్లాడుకోండి అని చెప్పాను. ఆ తర్వాత సినిమా చేశారు. నేను సినిమా చూశాను. నాకు చాలా నచ్చింది. ఇది మా అబ్బాయికి చాలా మంచి ఆరంభం. ఒక తండ్రిగా నేను చాలా ఆనందంగా ఉన్నాను.

తనకు చిన్నప్పటి నుంచి యాక్షన్ సినిమా చేయాలని ఉండేది. తనకి యాక్షన్ చాలా ఇష్టం. నన్ను యాక్షన్ సినిమాలు చేయమని చెప్తుండేవాడు. అలాంటి సినిమాలు చేయడం తన కల. ఒక రోజు తను యాక్టర్ కావాలి అని చెప్పాడు. అలా చెప్పిన ఏడాదిలోనే సినిమా చేశాడు. అదంతా డైరెక్టర్ అనల్ అరసు మాస్టర్, నిర్మాత రాజ్యలక్ష్మి వలన సాధ్యపడింది. ఈ సినిమాకి తెలుగులో డైలాగ్స్ రాసిన భాష్యశ్రీకి థ్యాంక్స్. వరలక్ష్మి, నేను చాలా మంచి ఫ్రెండ్స్ . తనకి చాలా హై ఎనర్జీ ఉంటుంది. ఈ సినిమాలో యాక్షన్ ఎమోషన్ అన్ని చాలా అద్భుతంగా కుదిరాయి. తప్పకుండా ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుంది’ అని తెలిపారు. ‘విజయ్ సేతుపతి అంటే నాకు చాలా ఇష్టం. వరలక్ష్మీ శరత్ కుమార్ మా జయమ్మ. తనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంటుంది. రీసెంట్‌గా నేను ‘జాట్’ సినిమా చేశాను. అనల్ అరసు మాస్టర్ సూపర్ యాక్షన్ చేశారు. యాక్షన్ కొరియోగ్రఫీని ఒక కథ లాగా చెప్పారు.

‘ఫీనిక్స్’ ట్రైలర్ చాలా బాగా అనిపించింది. ఈ సినిమా తమిళంలో రిలీజ్ అయ్యి చాలా పెద్ద హిట్ అయింది. సినిమా బాగుందంటే ఏ భాష అయినా సరే వాళ్ళ గుండెల్లో పెట్టుకుంటారు. విజయ్ ని అలానే గుండెల్లో పెట్టుకున్నారు. సూర్యకి కూడా అలాగే వెల్‌కమ్ చెప్తూ, తెలుగులో కూడా ఈ సినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను’ అని డైరెక్టర్ గోపీచంద్ మలినేని చెప్పారు. ‘విజయ్ సేతుపతి వాళ్ళ అబ్బాయి సినిమా అనగానే మరో ఆలోచన లేకుండా ఓకే చెప్పాను. తమిళ్లో చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా అలాంటి విజయాన్ని సొంతం చేసుకుంటుందని నమ్ముతున్నాను’ అని వరలక్ష్మి శరత్ కుమార్ చెప్పారు. డైరెక్టర్ అనల్ అరసు మాట్లాడుతూ,’ఆల్రెడీ తమిళ్‌లో రిలీజ్ అయ్యి, చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా అంత పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాను. సూర్యకి చాలా టాలెంట్ ఉంది’ అని అన్నారు. ‘విజయ్, వరలక్ష్మి, గోపీచంద్‌కి థ్యాంక్స్. ఈనెల 7న ఈ సినిమా థియేటర్స్‌లో రిలీజ్ అవుతుంది. అందరూ ఈ సినిమాని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు. నాకు ఈ ఛాన్స్ ఇచ్చిన మా నిర్మాతకి కృతజ్ఞతలు. తమిళంలో మంచి ఆదరణ పొందింది. తెలుగులో కూడా బాగా ఆడుతుందనే నమ్మకం ఉంది. ఓ మంచి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం కావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమా మీకు నచ్చుతుంది.

**- హీరో సూర్య సేతుపతి**



**భారీ సెట్‌లో పాట చిత్రీకరణ**

హీరో రవితేజ, దర్శకుడు కిషోర్ తిరుమల కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. సోమవారం నుంచి హీరో రవితేజ, హీరోయిన్ ఆషికా రంగనాథ్ పై మూవీ టీం ఒక పాటను చిత్రీకరిస్తోంది. ఈ పాట కోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న ఈ పాట అదిరిపోయే డ్యాన్స్ నంబర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు అని చిత్రయూనిట్ తెలిపింది. రవితేజ, ఆషికా రంగనాథ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ : ప్రసాద్ మూరెళ్ల, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విజరు కుమార్ చాగంటి.



# మహిళా క్రికెటర్లపై కనకవర్షం



5న ఆటగాళ్లతో కలిసి రండి: ప్రధాని కార్యాలయం నుంచి బిసిసిఐకి ఆహ్వానం

దుబాయ్: తొలిసారి వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత మహిళా క్రికెటర్లపై కనకవర్షం కురుస్తోంది. ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరిన టీమిండి యా.. విశ్వ విజేతగా నిలవడంతో క్రీడాభిమాను లంతా సంబరాలు జరుపకుంటుండగా.. ట్రోఫీ నెగ్గిన భారత మహిళా జట్టుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ట్రోఫీతో పాటు రూ.39.80కోట్లు నగదు బహుమతి అందజేసింది. ఇక భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) తొలిసారి ఐసిసి ట్రోఫీ ముద్దాడిన భారతజట్టుకు రూ.51కోట్ల నగదు బహుమతి సోమవారం ప్రకటించింది. ఈ క్రమం లోనే భారతజట్టు తరఫున ఆడిన క్రికెటర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నజరానాలు ప్రకటిస్తు న్నాయి. ఆదివారం జరిగిన

## - ఐసిసి రూ.39.80కోట్లు,
## - బిసిసిఐ రూ.51కోట్లు నజరానా

ఫైనల్లో దక్షిణాఫ్రికా మహిళలను ఓడించి తొలిసారి టైటిల్ నెగ్గిన హర్మన్‌ప్రీత్ సేనకు రికార్డు స్థాయిలో 44లక్షల 80వేలడాలర్లు (రూ. 39కోట్ల 80 లక్షలు) ప్రైజ్‌మనీ లభించింది. రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా జట్టుకు 22 లక్షల 40 వేల డాలర్లు (రూ. 19కోట్ల 90 లక్షలు) లభించాయి. సెమీఫైనల్లో ఓడిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లకు ఒక్కో జట్టుకు 11 లక్షల 20 వేల డాలర్ల (రూ. 9 కోట్ల 94 లక్షలు) చొప్పున అందుకున్నాయి. ఐదు, ఆరు స్థానాల్లో నిలిచిన శ్రీలంక, న్యూజిలాండ్ జట్లకు 7 లక్షల డాలర్ల (రూ. 6కోట్ల 21లక్షలు) చొప్పున%ౌ% ఏడు, ఎనిమిదో స్థానాల్లో నిలిచిన బంగ్లాదేశ్, పాకిస్తాన్ జట్లకు 2 లక్షల 80 వేల డాలర్ల (రూ. 2కోట్ల 48 లక్షలు) చొప్పున లభించాయి. అంతేకాకుండా ఈ మెగా ఈవెంట్‌లో ఆడిన ఎనిమిది జట్లకు గ్యారంటీ మనీ కింద 2 లక్షల 50 వేల డాలర్ల (రూ. 2 కోట్ల 22 లక్షలు) చొప్పున దక్కాయి. లీగ్ దశలో సాధిం చిన ఒక్కో విజయానికి ఆయా జట్లకు 34 వేల 314 డాలర్ల (రూ. 30లక్షల 47 వేలు) చొప్పున దక్కాయి.

**300 శాతం పెరిగిన ప్రైజ్‌మనీ**

%వన్డే ప్రపంచకప్ విజేతకు అందజేసే ప్రైజ్‌మనీ ఈసారి ఏకంగా 300 శాతం పెరిగడం గమనార్హం. ఐసిసి అధ్యక్షుడు జై షా ఈ పెంపుదల చేసినట్లు బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు.

**బిసిసిఐ రూ.51కోట్లు నజరానా**

రెండుసార్లు(2005, 2017)లలో ఫైనల్‌కు చేరినా.. రన్నరప్‌కే పరిమితమైన టీమిండియా.. ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరి విశ్వవిజేతగా నిలిచింది. దీంతో బిసిసిఐ భారీ నజరానా ప్రకటిం చింది. టీమిండియాకు రూ.51 కోట్లు బహుమతిగా ఇవ్వనున్నట్లు బిసిసిఐ కార్యదర్శి సైకియా సోమవారం ప్రకటించారు. ఇది ఆటగాళ్లు, కోచ్‌లు, సహాయ సిబ్బందితోపాటు, సెలెక్షన్ కమిటీ సభ్యులందరూ పంచుకోవాలని తెలిపారు. దీంతో కోచ్, ఆటగాళ్లు ఒక్కొక్కరు కనీసం రూ.2.5 నుంచి రూ.3కోట్లు, సహాయ కోచ్‌లు, అధికారులు రూ.25 నుంచి రూ.30లక్షల వరకు అందుకోనున్నారు.



**వరల్డ్ కప్ జట్టులో నలుగురికి చోటు**

ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ సంగ్రామం ముగిసింది. ఈ టోర్నీలో భారత మహిళల జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. 13వ సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేసిన నలుగురు భారత క్రికెటర్లు ‘వరల్డ్ కప్ టీమ్ ఆఫ్ ది టోర్నీ’లో చోటు దక్కించు కున్నారు. క్రీడాభిమానులను అలరించిన వన్డే ప్రపం చకప్ ముగియడంతో క్రికెట్ వెబ్‌సైట్(ఇఎస్‌పిఎన్ క్రిక్‌ఇన్ఫో)జట్టును ప్రకటించింది. ఇందులో భారత్ నుంచి నలుగురు, రన్నరప్ దక్షిణాఫ్రికా జట్టు నుంచి ముగ్గురు ఎంపికవ్వగా.. ఆస్ట్రేలియా జట్టులోని ముగ్గురు, ఇంగ్లండ్ నుంచి ఒకరికి చోటు లభించిం ది. స్మృతి మంధాన ఓపెనర్‌గా, మిడిలార్డర్ బ్యాటర్ గా జెమీమా రోడ్రిగ్స్, వికెట్ కీపర్‌గా రీచా ఘోష్.. స్పిన్ ఆల్‌రౌండర్‌గా దీప్తి శర్మలు ఎంపికయ్యారు.

**వన్డే ఉత్తమ జట్టు:** వొల్వార్ట్(కెప్టెన్), మంధాన, రోడ్రిగ్స్, మరిజానే కాప్, సథర్లాండ్, గార్డ్‌నర్, రీచా(వికెట్ కీపర్), డీక్లెర్క్, దీప్తి శర్మ, కింగ్, ఎకిల్‌స్టోన్. 12వ ప్లేయర్: సోఫీ డెవినె.

**బిసిసిఐకి ఆహ్వానం**

తొలిసారి మహిళల వన్డే ప్రపంచకప్‌ను నెగ్గిన భారత మహిళా క్రికెటర్లకు భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్యాలయం నుంచి ఆహ్వానం లభించింది. సోమవారం(5న) భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) ఛాంపియన్స్ జట్టుతో కలిసి రావాల్సిందిగా అందులో రాసి ఉంది. దీంతో ముంబయిలోనే ఉన్న టీమిండియా ఆటగాళ్లు, సహాయ సిబ్బంది ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన అనంతరం తమ తమ రాష్ట్రాలకు బయల్దేరి వెళ్లనున్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన

# కదిరి ప్రాంత ప్రజల్లో భరోసా నింపింది

- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, సూర్య వాస్తవం, నవంబర్ 3:** ఈనెల 1వ తేదీన తలుపుల మండలం పెద్దన్నవారిపల్లెలో జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కదిరి ప్రాంత ప్రజలలో భరోసా నింపిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు సోమవారం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందుగా భారతీయ మహిళా జట్టు ప్రపంచ కప్ గెలిచిన సందర్భంగా మహిళా జట్టుకు శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కావడంతో ప్రజల్లో కానీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలలో గాని ఒక నమ్మకాన్ని పెంచింది.తక్కువ సమయం అయినప్పటికీ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం మొత్తం బాధ్యత తీసుకొని, మాతో సమన్వయం చేసుకొని పూర్తి స్థాయిలో విజయవంతం చేసిన జిల్లా అధికార యంత్రాంగాన్ని, నియోజకవర్గ అధికార యంత్రాంగాన్ని, తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన, కూటమి నాయకులకు కార్యకర్తలకు తలుపుల మండల తెలుగుదేశం పార్టీ నాయకులుకు,కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ముఖ్యమంత్రి కదిరి ప్రజల చిరకాల కాంక్ష జిల్లా ఏడిజే కోర్టు ను ప్రకటించడం పై నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు.హిందూపురం రోడ్డులో ఉన్నటువంటి మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ కావచ్చు, మైనార్టీ పాలిటెక్నిక్ కావచ్చు, అసలు పూర్తిగా మిగిలిపోయే పరిస్థితుల్లోంచి కాపాడుకోవడం కోసం ముఖ్యమంత్రి నిధులు కేటాయిస్తున్నాం అని తెలియజేయడం తో మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రి కి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం.అంతేకాకుండా ఖబ్రస్తాన్ కావచ్చు రోడ్డుల నిర్మాణాలు పై ముఖ్యమంత్రి తో చర్చించడం జరిగింది,ఆయన సానుకూలంగా స్పందించారు అని ఎమ్మెల్యే అన్నారు.అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా నడిపిస్తున్న నాయకత్వం నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్టానికి ముఖ్యమంత్రి గా పనిచేస్తున్నారు.

### ఇది నిజంగా రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం

అంతేకాకుండా తొందరలోనే పవన్ కళ్యాణ్ కార్యక్రమం ఉంటుంది.డేట్లు తొందరలోనే తెలియజేస్తాం.తద్వారా ఈ ప్రాంతానికి ఉన్నతమైన నాయకులు రావడం ద్వారా ప్రాంతానికి మంచి జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. అంతే కాకుండా కదిరి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి గుడి తీరు వీధులు కావచ్చు ఇక్బాల్ రోడ్డు కావచ్చు స్టెన్తింగ్ రోడ్డు వైండిగ్ కోసం అడిగినాం.దాన్ని పుర ప్రముఖులతో మాట్లాడి వాళ్ళ ఆలోచనలు కూడా పరిగిణిలోకి తీసుకొని గతంలో టిడిఆర్ కి ఆ రోజు కూడా నేను కన్సల్ట్ ఇవ్వాళ. 2013 ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్ ,లేదంటే వాళ్ళకి ఏదైనా ఆల్టర్నేట్ ల్యాండ్స్ ఇవ్వడమా, ఏదో ఒక మోడల్ నీ అందరినీ కాన్సెసెస్ తీసుకొని అందరి అభిప్రాయాన్ని ఏకాభిప్రాయాన్ని తీసుకొని ముందుకు పోయే ఆలోచనతోనే పోతున్నాం అని ఎమ్మెల్యే తెలిపారు.

## 10న కర్నూలులో

# వాల్మీకి బోయల దృఢ సంకల్ప దీక్ష

- ఏపీ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవ, జిల్లా అధ్యక్షుడు మాధవయ్య



**అనంతపురం టౌన్. సూర్య వాస్తవం, నవంబర్ 3:** వాల్మీకి బోయల ఎస్టీ సాధన మరియు హక్కుల కోసం ఈ నెల 10వ తేదీన కర్నూలు లో జరిగే దృఢ సంకల్ప దీక్షను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవ, జిల్లా అధ్యక్షుడు మాధవయ్య చేతుల మీదుగా పోస్టర్లు విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... దశాబ్దాల కాలంగా ఎస్టీ హెూదా పునరుద్ధరణ కోసం పోరాడుతున్న వాల్మీకి బోయ జాతిని అధికారంలోకి వచ్చిన ప్రతీ ప్రభుత్వం మోసం చేస్తూనే ఉందని తెలిపారు, అదే విధంగా ప్రస్తుతం రాష్ట్ర మరియు కేంద్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా గతంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కాలక్షేపం చేస్తోందని మండిపడ్డారు, కావున కర్నూలులో జరిగే వాల్మీకి బోయల దృఢ సంకల్ప దీక్షకు పెద్ద ఎత్తున వాల్మీకి బోయలు హాజరయ్యి ఐక్యతను చాటాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం జిల్లా కార్యదర్శి చలపతి,ప్రొఫెషనల్ వింగ్ ప్రెసిడెంట్ నాగరాజు,టౌన్ ప్రధాన కార్యదర్శి ముత్యాలు,రుద్రంపేట కార్యదర్శి పెద్దన్న, కూడేరు మండల యూత్ ప్రెసిడెంట్ వీరా, రాప్తాడు మండలం యూత్ ప్రెసిడెంట్ మోహన్ మరియు నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పర్యటన

## డంపింగ్ యార్డ్ పనులను వేగవంతం చేయండి - అధికారులు ఆదేశించిన పట్టాభిరామ్



**కుప్పం, సూర్య వాస్తవం, నవంబర్ 3:** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ సోమవారం కుప్పంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ ను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడాపిడి వికాస్ మర్మ్మత్, మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కడ అడ్వైజరి కమిటీ సభ్యులు రాజ్ కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎమ్మెల్సీ, అధికారులతో కలిసి 11వ క్లస్టర్ పరిధిలోని 9వ వార్డు మోడల్ కాలనీ ప్రాంతంలో పర్యటించారు.అక్కడి డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించి భవిష్యత్తులో డంపింగ్ యార్డ్ ప్రాంతంలో చేపట్టవలసిన అధునాతన కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ నెలలోపు డంపింగ్ యార్డ్ ను ఆధునికంగా తీర్చిదిద్ది పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు .ఈకార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ వెంకటేష్, డీకే పల్లి గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ టి కె సోమశేఖర్, నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, కుప్పం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి నరేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, తొమ్మిదవ వార్డు పార్టీ అధ్యక్షులు అల్లా బకష్, స్థానిక బూత్ ఇన్చార్జి గని, టిడిపి నాయకులు పరమ సముద్రం ప్రతాప్ సింహ, వెంకటరమణ (నాను),శాంతిపురం నేతలు కందస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కురుగొండ పీఏసీఎస్ చైర్మన్‌కు పరామర్శ



**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 3:** కురుగొండ పీఏసీఎస్ చైర్మన్ దారా అంకయ్యను మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం పరామర్శించారు. దారా అంకయ్య ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని కురుగొండ గ్రామంలోని తన నివాసములో విశ్రాంతి తీసుకుంటున్నారు.సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదివారం కురుగొండ గ్రామానికి చేరుకుని దారా అంకయ్యను పరామర్శించి,ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. దారా అంకయ్య త్వరగా పూర్తి ఆరోగ్యంగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని నెలవల ఆకాంక్షించారు.ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టంరెడ్డి శ్రీనివాసరెడ్డి,వెందోటి నారాయణరెడ్డి,పల్లంపర్తి రాధా కృష్ణారెడ్డి, కృష్ణయ్య, మాధవయ్య, గోవిందయ్య,మణి పలువురు నాయకులు ఉన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్‌గా శ్రీహరిరెడ్డి ప్రమాణ స్వీకారం





**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 3:** ఇటీవల ఎన్నికైన దొరవారిసత్రం పిఏసిఎస్ చైర్మన్. ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి ప్రమాణ స్వీకారం మహెూత్సవానికి హాజరయ్యారు. సుళ్ళూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నిలవల విజయశ్రీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తదితరులు.. దొరవారి సత్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి.. యువ నాయకుడు పొట్లపూడి రాజేష్ హాజరై.. నెలవల విజయశ్రీని, అలాగే నెలవల సుబ్రహ్మణ్యం చైర్మన్ ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డిలను శాలువాలతో సత్కరించాడు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మోటకట్ల హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 3:** రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్, బేస్ బాల్ క్రీడా పోటీలకు మోటకట్ల హైస్కూల్ విద్యార్థులు 9 మంది ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయు రాలు చప్పిడి పద్మజ తెలిపారు. సోమవారం ఉదయం పాఠశాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు రాయచోటి లో జరిగిన ఎంపికలలో సాఫ్ట్ బాల్ నందు అండర్ 14 విభాగంలో బాలురలో మోక్షజ్ఞ, బాలికల విభాగంలో నాగదీపిక , అండర్ 17 బాలుర విభాగంలో వెంకట్, మనోజ్‌బీ బాలికల విభాగంలో హర్షిత ఎంపికయ్యారన్నారు. అలాగే బేస్ బాల్ నందు అండర్ 14 విభాగంలో మోక్షజ్ఞ, బాలికల విభాగంలో నాగదీపిక, అండర్ 17 బాలుర విభాగంలో వెంకట్, బాలికల విభాగంలో హర్షిత ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మజ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతమైన మోటకట్ల నుండి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపీ కావడం గర్వకారణంగా ఉందన్నారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో వీరంతా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను, అలాగే వారికి మంచి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వేణుమాధవ్ రాజును పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది చిదంబర రెడ్డి, పద్మావతి, నాగ శేషారెడ్డి, నాగేశ్వర నాయక్, భాస్కర్, ప్రసాద్ రాజు, నరసింహులు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో 5.28 కోట్లకు ఐపీ

- వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించిన బాధితులు



**మదనపల్లె, సూర్య వాస్తవం, నవంబర్ 3:** అన్నమయ్య జిల్లాలో ఓ బంగారం షాపు యజమాని కస్టమర్ల డబ్బులను, బంగారాన్ని ఎత్తుకుని అదృశ్యం అవ్వడమే కాకుండా ఏకంగా రూ. 5.28కోట్లకు స్థానిక కోర్టులో ఐపీ పెట్టి బాంబు పేల్చాడు. మదనపల్లెలో బంగారుషాపు యజమాని ప్రజలు నగలు చేయడానికి ఇచ్చిన డబ్బు, బంగారు నగలతో పరారై ఏకంగా ఐదు కోట్లకుపైగా కోర్టులో ఐపీపెట్టడం సోమవారం మదన పల్లెలో వెలుగు చూడటం తీవ్ర కలకలం రేపుతోంది. గత నెల 27న బాధితులు స్థానిక సిపాయి వీధికి చెందిన బంగారు షాపు యజమాని సాయిసురేశ్ ఇంట్లోనే, బంగారం షాపు నిర్వహిస్తున్నాడని నమ్మి పెళ్లిళ్ళ కోసం ఆర్డర్ ఇచ్చిన బంగారు నగలు, నగదుతో పరారైనట్లు బాధితులు నారాయణ, మహేశ్ తదితలు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. కాగా నిందితుడు కస్టమర్లకు పట్టు పడకుండా తప్పించుకు తిరుగుతూ.. కోర్టులో తెలివిగా ఐదు కోట్లకు పైగా ఐపీ పెట్టి బాంబ్ పేల్చాడు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854